సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 22, ఫిబ్రవరి 2024 పేజీలు - 8




# బెల్ట్ షాపుల పై ఎస్సై రంగారెడ్డి కొరడా

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహించే వారిపై ఎస్సై రంగారెడ్డి కొరడా జులుపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని శివన్నగూడెం గ్రామంలో ఐతరాజు శ్రీను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బెల్టుషాప్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. పట్టుబడిన మద్యాన్ని సీజ్‌చేసి బెల్ట్ షాప్ నిర్వాహకుడు శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ఖాళీ ప్రదేశంలో మందుబాబుబు మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా

# 24న ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటించనున్న కలెక్టర్



నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా 24న ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. బుధవారం ఆమె తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం ఏప్రిల్ 4వ తేదీన పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. ఈ ఓటింగ్ కోసం 95 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. పోలింగ్ స్టేషన్ల జాబితా పరిశీలించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలుపగా అట్టి పోలింగ్ స్టేషన్ల జాబితాను ఈసీఐకి పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జే. శ్రీనివాస్, గుమ్మల మోహన్ రెడ్డి, పోతెపాక లింగస్వామి, బక్క పిచ్చయ్య, బి. మల్లిఖార్జున్, యారా శ్రీను, ఎస్‌కె చాంద్‌పాషా, మహమ్మద్ అబ్దుల్ మాలిక్, ఖుతుబుద్దీన్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎలక్షన్ డిటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు, ఏర్పాట్ల పై

# మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ




నల్గొండ జిల్లా బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు, ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జే. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని నియోజకవర్గానికి 8 మంది చొప్పున ఎంపిక చేసిన ట్రైనర్స్‌కు ఎన్నికల విధులు, ఏర్పాట్లు, మార్గదర్శకాలు, తదితర అంశాలపై జిల్లా మాస్టర్ ట్రైనర్స్ బృందంచే శిక్షణ నిర్వహించడ జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ ఏడీ హుస్సేన్ బాబు, మాస్టర్ ట్రైనర్స్ తరాల పరమేష్, బాలు, గోపి, సోమయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌ను సన్మానించిన బోగారం అంబేద్కర్ యువజన సంఘం

వివరాలు 8లో

# సింహ వాహన సేవ పై స్వామివారు

## ఆలయ తిరువీధుల్లో ఊరేగింపు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 19వ తేదీన స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఈనెల 25వ తేదీన అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగియను న్నాయి. మూడవరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోవనం పూజలు నిర్వహించి సింహవాహన సేవపై నయనమనోహరంగా అలంకరించి వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఆలయ తీరువీధుల్లో ఊరేగించి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. బుధవారం రోజు సాయంత్రం ఎదుర్కోల్లు, 22న తిరుకల్యాణం, 23న రదోత్సవం, 24న చక్రస్నానం, 25న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నూతన ట్రైనీ కానిస్టేబుళ్ల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## - పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలి - పోలీస్ కొలువు సాధించినందుకు గర్వపడాలి




నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎంపికైన ట్రైనీ కానిస్టేబుల్స్‌కు 9 నెలల శిక్షణ నిమిత్తం సంగారెడ్డి, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుండి వచ్చిన ఏఆర్ విభాగానికి చెందిన 203 మంది పురుష అభ్యర్థుల శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ట్రైనీ కానిస్టేళ్లకు ముందుగా అభినందనలు తెలిపి మాట్లాడుతూ వేలాది మంది అభ్యర్థులతో పోటిపడి తుది పరీక్షలో అర్హత సాధించి ఎంపికై శిక్షణ కోసం పోలీస్ శిక్షణా కేంద్రానికి వచ్చి తొమ్మిది నెలల పాటు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ శిక్షణ సమయంలో ఇండోర్ మరియు ఔట్‌డోర్‌లలో శిక్షకుడు తెలిపే ప్రతి అంశాలపై పట్టుసాధిస్తూ 9 నెలలు పూర్తిచేసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డీఎస్పీ విఠల్ రెడ్డి, యస్.బి. డీఎస్పీ రమేష్, సైబర్‌క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సిఐలు గోపి, సత్యనారాయణ, కొండల రెడ్డి, కరుణాకర్‌చ ఆర్ఐలు హరిబాబు, సూరప్ప నాయుడు, ఎస్ఐలు, అవుట్‌డోర్, ఇండోర్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



# సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించాలి



బొమ్మలరామారం, మేజర్ న్యూస్ : బొమ్మలరామారం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించాలని కోరుతూ ఎంఆర్‌పియస్ తరపున మైలారం జంగయ్య బుధవారం మండలానికి వచ్చిన టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎంఆర్‌పీయస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో మూతపడిన బిసి హాస్టల్ భవనాన్ని పునరుద్ధరించాలని, ఎయిమ్స్ కాలేజీ హాస్టల్ మంజూరై చాల రోజులైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం క్లియరెన్స్ లేక ఆగిపోయిందన్నారు. స్టోన్ క్రషర్‌ల ధాటికి మండలంలో ఇండ్లు దెబ్బ తింటున్నాయని తెలిపారు.

# నల్లగొండ పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలు



నల్లగొడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణం గొల్లగూడెంలో ఉన్నటువంటి మేకల అభినవ స్టేడియంలో కేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలు క్రికెట్, సపక్ తక్రా ఈరోజు ఘనంగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరల్డ్ హిందూ లైన్స్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు, బిజెపి జాతీయ నాయకులు పెరిక సురేష్ పాల్గొని ప్రారంభించారు. కెలో ఇండియా, కెల్లో తెలంగాణ జితో నల్గొండ అనే నినాదంతోనీ మన నల్గొండ పార్లమెంట్ యువత కోసం 38 మండలాలు 12 టౌన్ లో మొత్తం 50 టీమ్లతో పాటు మన పార్లమెంటులోని యువత కోసం క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం యువతకి చదువుతోపాటు క్రీడల్లో కూడా పోటీ తత్వం పెంచాలనే లక్ష్యంతో ఈ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, నల్గొండ ఈ కార్యక్రమం ఈరోజు ప్రారంభించడం జరిగిందని పేరిక సురేష్ తెలియజేశారు. ముఖ్యంగా ఈరోజు ఇన్ని టీములు పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, అదే విధంగా 23 24 తేదీలలో లో మన నాగార్జున డిగ్రీ కళాశాలలో సాపక్ తక్ర క్రీడలు జరుపుతున్నాము అని పేరికా సురేష్ అన్నారు. ఈ అట్లలలో కూడా అత్యధిక సంఖ్యలో క్రీడాకారుల పాల్గొనాలని పెరిక సురేష్ కోరారు. క్రికెట్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు, రెండవ బహుమతి 30వేలు, మూడవ బహుమతి 10వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని పెరిక సురేష్ తెలియజేశారు.

# కమ్యూనిజం అజెయం

నల్లగొడ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలో పెట్టుబడిదారీ దోపిడి వర్గం శాశ్వతం కాదని కమ్యూనిజమే అజేయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున బండా శ్రీశైలం అన్నారు. బుధవారం కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక 176వ వార్షికోత్సవం - రెడ్ బుక్ డే సందర్భంగా నల్లగొండ దొడ్డి కొమరయ్య భవన్‌లో సోషలిజం విజయాలు- -విచ్చిన్నాలు అనే పుస్తకాన్ని పఠనం చేయడం జరిగింది.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడీదారులకు పెట్టుబడుదారులకు సింహ స్వప్నంగా కమ్యూనిజం నిలుస్తుందని అన్నారు. దేశంలో మతోన్మాదులు మతాల మధ్య జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మితవాద శక్తులను నిరోధించడానికి లెఫ్ట్ భావజాలం వృద్ధి చెందడానికి దేశంలో కమ్యూనిస్టు వామపక్ష అభ్యుదయవాద శక్తుల మధ్య సంఘీభావం సహకారం పెరగడం ఎంతో అవసరమని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య గంజి మురళీధర్, మల్లం మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

## కన్నెకంటి వెంకటేశ్వర చారి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్న పేట పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించే బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర చారి కోరారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్నం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ రోడ్ షోలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపెల్లి వెంకట రమణారెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, కన్నెకంటి వెంకటేశ్వర చారి కోరారు.

# బిజెపి కృష్ణమ్మ విజయం కల్పయాత్ర



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి కృష్ణమ్మ విజయసంకల్పయాత్రలో భాగంగా ముక్తల్ నియోజకవర్గం కృష్ణ గ్రామంలో కేంద్ర మత్స్య, పశు సంవర్థక సహకార శాఖ మంత్రివర్యులు పురుషోత్తం రూపాలా, కేంద్ర మంత్రి ఈశాన్య ప్రాంతం యొక్క పర్యాటక, సంస్కృతి, అభివృద్ధి శాఖ మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, మహబూబ్‌నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎ.పిజితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి అనారోగ్యంతో మృతి




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు గడ్డం స్వామి వయసు52, గత కోంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మృతి చెందారు. గడ్డం స్వామి తెలంగాణ ఉద్యమంలో మండల స్థాయిలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన గతంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేశారు. స్వామికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

# మునుగోడులో 'మండి' ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

## - ఆనందం వ్యక్తం చేస్తున్న మండల వాసులు

## - మునుగోడు చుట్టూ పక్క ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




మునుగోడు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోనీ చౌటుప్పల్ రోడ్‌కు బుధవారం మండి బిర్యాని ఫ్యామిలీ రెస్టారెంట్‌ని ఐఎస్ఓ వ్యవస్థాపకులు రవితేజ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం నుండి మునుగోడు మండల కేంద్రంతో పాటు చుట్టూ పక్క ప్రాంత వాసులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు విశ్రాంత సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లామంటే నల్లగొండ జిల్లా కేంద్రానికి వెళ్ళవలసి వచ్చేదన్నారు. దీంతో సమయం సరిపోక కుటుంబ సభ్యులతో గడపటం చాలా ఇబ్బందిగా ఉండేదని అన్నారు. అట్టి అవస్థలు గమనించి మునుగోడు పరిసర ప్రాంతం వాసులకు, వారాంతంలో కుటుంబం సభ్యులతో ప్రశాంతంగా గడిపే విధంగా సకల సౌకర్యాలతో మంచి నాణ్యతతో కూడిన బిర్యాని సెంటర్ మరియు మండి బిర్యాని ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు. మండలంలోని ప్రజలు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సాయి సుమంగళి గార్డెన్స్‌లో బిఆర్ఎస్ నాయకులు దాచేపల్లి మధు కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి యాదయ్య వారి కుటుంబ సభ్యులు, రజిత, స్వాతి, ఉప్పల మోహన్ దంపతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ అశోక్, ఆంజనేయులు, రిపోర్టర్లు కొండల్, బాబన్న, పోల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలు

## - కృష్ణణ్




భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ః నేడే శ్రీశ్రీశ్రీ పద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను రాష్ట్రప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని జిల్లా గ్రామీణ అధికారి కృష్ణణ్ తెల్పారు. ఈ సందర్భంగా ఈనెల 22వ తేదిన భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో దయం 10.30నిమిషాలకు కార్యక్రమము మొదలు అవుతుందని తెల్పారు. ఈ సందర్భంగా అందరూ పాల్గోన్ని కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు.

# ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి వృద్ధుడు మృతి



మునుగోడు, మేజర్ న్యూస్ : ప్రమాద వశాత్తు మురికి కాలువలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి శంకరయ్య తన కులవృత్తిలో భాగంగా అదే గ్రామానికి చెందిన ఈడగోని రామలింగయ్య కుమారుడు ఈడగోని నవీన్ వివాహమునకు హాజరై పెళ్ళిలో పోల్ రాశి తిరిగి తనకున్న టీవీఎస్ ఎక్సెల్ టిఎస్ 05 ఇఏ 6163 బండిమీద బయలు దేరగా బీపీ ఎక్కువ అయి కళ్ళు కనబడక మండల కేంద్రంలోని కమ్మగూడం మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడిపోగా తలకు వెనుక భాగంలో తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. దీంతో స్థానికులు 108 ఫోన్ చేయగా నార్కట్పల్లిలోని కామినేని ఆసుపత్రికి బయలుదేరగా మార్గమధ్యంలో చనిపోయాడు. భీమనపల్లి శంకరయ్య భార్య భీమనపల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపారు.

# మేళ్లచెరువులో గంజాయి పట్టివేత



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : బుధవారం జగ్గయ్యపేట నుండి వస్తున్న గంగజాయి వాహనాన్ని మేళ్లచెరువులో నిఘా ఉంచిన పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం




నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం జరిగే వార్షికోత్సవంలో దేవుని తర్వాత దేవునిగా భావించే డాక్టర్లను ఆయా స్పెషాలిటీస్ ద్వారా మంచి సేవలు సమాజానికి అందించిన వారిని అతిథుల మధ్య వారికి సన్మానం, మెమెంటోలతో సత్కరించటం జరిగింది. ఈ ఫౌండేషన్ యొక్క 15వ వార్షికోత్సవం సందర్భంగా నల్గొండ నుంచి డాక్టర్ అనిత రాణి ఐఎంఎ నీలగిరి ప్రెసిడెంట్, డాక్టర్ ప్రవీణ్ ఐఎంఎ ట్రీసరర్, డాక్టర్ విశ్వజ్యోతి ఐఎంఎ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ కీర్తిరెడ్డి ఐఎంఎ జాయింట్ సెక్రటరీ లకు వైద్యరత్న బిరుదులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహిళా జడ్జ్ నంద, పాండు, శర్మ, అశీష్ చౌహాన్, రాఘవ, ది ఆర్గనైజర్ మల్లిఖార్జున్, మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు, వివిధ జిల్లాల నుంచి వచ్చి అవార్డులు అందుకున్నటువంటి అనేక మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ మరింత బాధ్యతను పెంచి సమాజంలో ఇంకా చురుగ్గా సేవలు అందించే విధంగా చేసిన మదర్ ఫౌండేషన్ వారికి సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యరత్న అవార్డులు అందుకున్న డాక్టర్లు అందరిని కూడా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ అభినందనలు తెలియజేశారు.

# అమలుకు సాధ్యంకాని హామీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్

## – మాజీ మంత్రి ఈటల రాజేందర్







మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన విజయ సంకల్పయాత్ర బుధవారం సాయంత్రం మోత్కూర్‌కు చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు సాధ్య కానివని, మోసగించే వారికి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. కేసీఆర్ పరిపాలనలో ఉన్నప్పుడు తెలంగాణలో సంపదకు కొదవలేదని, తానే దేశంలో నెంబర్‌వన్ సీఎం అని ప్రగల్బాలు పలికారని, కుటుంబ పాలన చేశాడని అన్నారు. ప్రజా క్షేత్రంలో లేకపోవడంతో ప్రజలు తిప్పికొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అక్రమ సంపదకు మార్గం కాళేశ్వరం ప్రాజెక్టు అని కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలు జరిగినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజల్లో చర్చజరుగుతుందన్నారు. మోడీ పాలనలో రైల్వే ఆధునీకరణ, హైవేల ఏర్పాటు తదితర అభివృద్ధి జరిగినట్లు వివరించారు. ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ 17 ఎంపీ సీట్లకు 17 బిజెపిని గెలిపించుకున్నట్లయితే కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల నిధులు తె ప్పిస్తామని, అలా చేయని పక్షంలో రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుల గొంగిడి మనోహర్, రాష్ట్ర నాయకులు పాపారావు, కృష్ణ యాదవ్, పడాల శ్రీనివాస్, కడియం రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, గుజ్జ సోమ నర్సయ్య, పట్టణ మండల అధ్యక్షులు పోచం సోమయ్య, దీటి సందీప్, బొట్టు అబ్బయ్య, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, బొట్టు కృష్ణయ్య, దీటి సంధ్యారాణి, మరాటి అంజయ్య, మధుసూధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్‌ల పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు పిర్యాదు



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గణపవరం రోడ్డులో సర్వే నంబర్ 496/3,496/4లో సుమారు ఏడు, ఎనిమిది ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాటు పెట్టి అమ్ముతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు తహసిల్దార్ ఆంజనేయులుకు పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, ముల్కలపల్లి రాములు, మాజీ సర్పంచ్ కోటేశ్వరావు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





తిరుమలగిరి రూరల్, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండలంలోని గుండెపురిలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల విద్యార్థులు కలెక్టర్‌గా మామిడి మనీషా, డి.ఇ.ఓగా అశ్విని, ఎంఎల్‌ఎగా ప్రేమ్ కుమార్, ఎంపిడిఓగా మనోహర్, జెడ్పీసీఈఓగా కోమలత, ఎంఇఓగా బిందు, సర్పంచ్‌గా భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీగా మహేశ్వరి, ప్రిన్సిపల్‌సెక్రటరీ శివమణి, ప్రధానోపాధ్యాయులు మౌనిక, టీచర్స్ నరేష్, జ్ఞానేశ్వరి, యాషావిని, దుర్గా, కృష్ణవేణి, దివ్య, సంగీత, దీరజలు వ్యవహరించారు. ఎంఎల్ఎ, డీఈఓ, కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ పాత్రలు గ్రామస్తులు బాగా అభినందించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామారావు తెలిపారు. సోమయ్య, లక్ష్మణ, రవి, స్వరూప రాణి, ఆనంద భాస్కర్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

***నల్గొండ అర్బన్ :*** ఎంపీయూపీఎస్ జి.చెన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలో



స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు కలెక్టర్‌గా పావని, డీఈవోగా మనోజ్, ఎంఈఓగా గోపిక, హెచ్‌ఎంగా సుష్మ, సర్పంచ్‌గా రాకేష్, ఎస్ఎంసి చైర్మన్‌గా శివ, ఎండిఓగా రిషి, ఉపాధ్యాయులుగా, అధికారులుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇ. సరిత, సహ ఉపాధ్యాయులు ఎన్ సునీత, అచ్చమ్మ, కృష్ణవేణి, తెరిస్సా, కె. సునిత తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** భువనగిరి పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి విద్యార్దులు ఉపాద్యాయులుగా మారి విద్యభోదనలు చేసారు. అనంతరం కళాశాలలో విద్యార్దులు ట్రెడిషనల్ డే కార్యక్రమమును కలర్ ఫుల్‌గా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్దులు చేసిన డ్యాన్స్, క్యాట్ వాక్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో కళాశాల కరస్పాండెంట్ ఎస్‌బి మల్లేషం, శ్రవణ్ కుమార్, శ్రీకాంత్, శంకర్, రమేష్, పట్టాబి, స్టీఫేన్, ప్రసన్నారెడ్డి, మౌనిక, మధు తదితరులు పాల్గోన్నారు.



సూర్య



### నల్గొండ జిల్లాకి నూతనంగా విచ్చేసిన

## డీఎస్పీ శివరాం రెడ్డికి ఘన సన్మానం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శివరాం రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. మహిళలకు రక్షణ కల్పించే విధంగా మహిళల సమస్యలు పరిష్కరించాలని డిఎస్పికి వివరిస్తూ మర్యాదపూర్వకంగా కలిసిన నాయకురాలు ఉపాధ్యక్షురాలు ఎగడి సుజాత ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ దుబ్బారూప కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు నాగరాణి, టౌన్ సెక్రటరీ లలిత మల్లిక మండల అధ్యక్షురాలు స్వరూపారెడ్డి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ లాలూ నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులకు చల్లా తేజ సహకారం అభినందనీయం



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ ఆర్థిక సహాయంతో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఫ్యాడ్లు, పెన్నుల పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు పరీక్ష ప్యాడ్, పెన్నులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు యువజన కాంగ్రెస్ చేస్తున్న సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టి నరేష్, నాయకులు కొరివి గంగయ్య, మదాసు దయాకర్ మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో ఆర్యవైశ్యులకు రెండు స్థానాలు కల్పించాలి

### ఆర్యవైశ్య నేతలు డిమాండ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : త్వరలో రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్‌కు జరిగే పాలక మండలి ఎన్నికల్లో రెండు చైర్మన్లు ఆర్యవైశ్యులకు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర నాయకులు ఊరే శ్రీదేవి లక్ష్మణ్ కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీతో పాటు మరొకటి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను పెడచెవిన పెట్టాయని, కాంగ్రెస్ ప్రభుత్వము ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలన్నారు.. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, ఆర్యవైశ్య మాల్ పట్టణ అధ్యక్షుడు వాస శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీతారాములు, పోలిశెట్టి సత్యనారాయణ, పోల అశోక్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

## మళ్ళీ ఆ అయోధ్య రామయ్యను చూస్తాము అని అనుకోలే

### కరసేవకులు చెనమోని రాములు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : అయోధ్య బాల రాముని దర్శనం కోసం వెళ్తూ మార్గ మధ్యలో ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ స్టేషన్ వద్ద ఆగి, ఆనాటి సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురైన చేనామోని రాములుకి చింతపల్లి బీజేపీ మండల శాఖ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి బాబ్రీ మసీదు అక్రమ కట్టడాలను కూల్చి, అయోధ్య రామ మందిర నిర్మాణము కోసం కరసేవకుడిగా వచ్చిన సమయం లో ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సి నగరంలో అరెస్ట్ అయి వారం రోజుల పాటు ఇక్కడ ఉండటం జరిగింది. ఆనాడు ప్రాణాలతో బయటపడి మళ్లీ అయోధ్యలో శ్రీరాముని మందిరాన్ని చూసి ఆ రామయ్యా ని దర్శించుట మనము కలలో కూడా అనుకోలేదు. ఆనాటి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వారం రోజులపాటు మమ్మల్ని నిర్బంధించిన ఆ బాధలు, ఈరోజు ఆ రామయ్య దర్శనానికి వెళుతుంటే చాలా సంతోషంగా ఉంది .బాబ్రీ మసీదు కూల్చివేత కు అయోధ్య రామ మందిర నిర్మాణము నకు ప్రయత్నించిన మాకు ఈరోజు అయోధ్యలో రాముని దర్శించుకునే భాగ్యాన్ని కల్పించిన ఆ నరేంద్ర మోడీకి దేవరకొండ నియోజకవర్గం రామ భక్తుల అందరి తరుపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివర్ల రమేష్, చింతపల్లి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ అబ్బాస్ దర్గా ఉరుసు వేడుకలు


### నేటి నుంచి 23 వరకు ఉత్సవాలు

### వివిధ జిల్లాల నుండి రానున్న భక్తులు

### ఉర్సు, కళ్యాణం ఒకేసారి జరగడం ఇక్కడ ప్రత్యేకత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పీకే .మల్లేపల్లి గ్రామంలోని హజరత్ అబ్బాస్ దర్గాలో 59వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి 11 గంటలకు ప్రారంభమైన గంధం ఊరేగింపు ఉదయం ఐదు గంటలకు దర్గాలో దర్గా ముత్తావలి జనాబ్, చాంద్ పాషా ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. దర్గా చైర్మన్ కె.వి.రమేష్ బాబు, దర్గా కమిటీ సభ్యులు సయ్యద్ బాషా, యూసుఫ్ పాషా తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి ఆని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2023 స్థానిక ఎన్నికలలో ఘనవిజయం సాధించిన కానుండి నిత్యం నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ఇచ్చిన నా మాటకు కట్టుబడి నియోజక వర్గం లో బెల్ట్ షాప్ లను గ్రామ గ్రామ బంద్ చేయించి పేద కుటుంబాలకు ఆదుకున్నారనీ తెలిపారు. నియోజకవర్గంలోని మహిళలు, గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులు బంద్ చేయించిన మా దేవుడని హర్షిస్తున్నారన్నారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలు, మండల ప్రజల తరఫున శాసనసభలో మునుగోడు నియోజకవర్గం సమస్యల పైన గలమెత్తి ప్రశ్నించినారని పేర్కొన్నారు. రాబోయే మంత్రి వర్గ విస్తరణలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ ఎంపీటీసి గొబ్బి మేరమ్మ అనారోగ్యంతో మృతి





నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండలంలోని కేశవాపురం కు చెందిన మాజీ ఎంపీటీసీ గొబ్బి మేరమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమే గతంలో రామచంద్రాపురం ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సమైక్య జిల్లా కార్యదర్శిగా పని చేసి నడిగూడేం, మునగాల మండలాల్లో పొదుపు సంఘాల్లో పేద మహిళలకు జరుగుతన్న అన్యాయం పై పోరాటం చేసి రెండవ సంఘ భందం ఏర్పాటు కు కృషి చేసారు.కాంగ్రెస్ పార్టీ లో పలు పదవులు చేపట్టారు.ఆమే మృతి పట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీను సంతాపం వ్యక్తం చేసారు.

***గొబ్బి మేరమ్మ మృతి బాధాకరం...*** పిసిసి మాజీ సబ్యూరాలు గొబ్బి మేరమ్మ మృతి బాధకరం అని కాంగ్రెస్ పార్టీ నడిగూడేం మండల అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి అన్నారు.బుదవారం కేశవాపురం అనారోగ్యం తో మృతి చెందిన గొబ్బి మేరమ్మ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఆమె మృతి కాంగ్రెస్ పారీ టకి తీరని లోటు అన్నారు.మేరమ్మ ఆశయాలను సాధించాలన్నారు.ఈకార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బాణాల నాగరాజు,దున్న శ్రీనివాస్,పగడాల ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి, మల్లేష్ యాదవ్,సతీష్,పుల్లయ్య,ఉపేందర్,అంజి,అర్జున్ రావు,సుబ్బరావు, మహిళా నాయకురాలు నీలీమా గాంధీ, నళిని రెడ్డి,వేపూరి తిరపతమ్మ ,జాన్, వీరయ్య, నాగరాజు, విజయ రామారావు, శ్రీను, అంబేద్కర్,పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవం

### దేవాలయంలో ప్రత్యేక పూజలు

### హాజరైన బిఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హెూమాలు, ఉత్సవాలు జరిపారు. పట్టణ మొత్తం కూడా మైకులు, లైటింగ్, స్వామి వారి చిత్ర పదాలతో లైటింగ్ ఉంచి భక్తులను ఆకర్షింప చేశారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు బిఆర్ఎస్ జిల్లానాయకులు గుత్తా అమిత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అయ్యవార్లు అందించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ - సుశీల దంపతులు గుత్తా అమిత్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ -సుశీల, రైతు బంధు మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీనివాస్ గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్, మాడ్గుల యాదగిరి, మండల యువజన అధ్యక్షులు తులసీరామ్, నెహ్రూ, పాండు, కోటేష్, పాండు, శివ, నరేష్ గౌడ్, మధు గౌడ్ తదితరులు ఉన్నారు.

# నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై రమేష్

బీబీనగర్,మేజర్,న్యూస్ః గ్రామాలల్లో జరుగుతున్న నేరాల పట్ల యువత నిరంతరం అప్రమత్తంగా ఉండి నేరాలను అరికట్టేందుకు కృషి చేయాలని బీబీనగర్ ఎస్సై రమేష్ అన్నారు.బుధవారం మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలోని చౌరస్తాలో గ్రామ యువకులకు నేర నియంత్రణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ యువకులు నేరాల పట్ల చాకచక్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా రాత్రివేళ కొత్త వ్యక్తుల సంచారాన్ని గమనించినట్లయితే వెంటనే 100 నెంబర్ డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పని చేస్తాయని అన్నారు. నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామ యువకులు పాల్గొన్నారు.



# నేడే చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రజా నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను భువనగిరి బైపాస్ రోడ్డులోని దీప్తి ఓటల్‌లో ఉదయం 9.30నిమిషాలకు ఘనంగా నిర్వహిస్తున్నట్టు కుతాడి సురేష్ తెల్పారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గంలోని అభిమానులు, చింతల యువసేన నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని తెల్పారు. అనంతరం 12 గంటలకు భువనగిరి పట్టణంలోని శివాలయంలోని అన్నదానం నిర్వహిస్తున్నట్టు తెల్పారు.

# కోశాధికారిగా ఎన్నికైన మందడి ఉపేందర్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియోషన్ కోశాధికారిగా ఎన్నికైన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోలాభిషులు శూభాకాంక్షలు తెల్పారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రేస్‌లో చేరిన కౌన్సిలర్ వెంకట్ నాయక్



భువనగిరి మేజర్‌న్యూస్ఃరోజు రోజుకు భువనగిరి మున్సిపాలిటిలోని బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రేస్ పార్టీలో చేరుతుండడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లలో అయోమయం ఏర్పాడినది.ఇప్పటికే పలువురు కౌన్సిలర్లు కాంగ్రేస్‌లో చేరడం, మరికొందరు తురవెనుక నుండి కాంగ్రేస్ పార్టీకి సపోర్ట్ ఇవ్వడం జరుగుతుంది. మంగళవారం భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 31వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ వెంకట్‌నాయక్ భువనగిరి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరినారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కాంగ్రేస్ కండువ కప్పి సాదరణంగా పార్టీలోకి అహ్వానించారు.

# విద్యా వ్యవస్థను కొంత మంది ఉపాధ్యాయులు రాజకీయం చేస్తున్నారు

### - సంతోష్ నాయక్

తుర్కపల్లి మేజర్‌న్యూస్ఃవరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గం ఎంఎల్‌సి అలుగుబెల్లి నరసింహరెడ్డి తుర్కపల్లి మండలానికి వచ్చిన సందర్బంగా లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ కలసి విద్యా వ్యవస్థపై కొంత మంది ఉపాధ్యాయులు రాజకీయాలు



చేస్తున్నారని అన్నారు.అదేవిదంగా ప్రభుత్వం నుండి అందాల్సిన ఉచిత విద్య పేద ప్రజలకు అందకుండ ,సంపూర్ణమైన విద్యా భోధన చేయకుండ విద్యా వ్యవస్థలో రియల్ ఎస్టేట్ చేసుకుంటు పిల్లలకు పాఠాలు చెప్పకుండ ,గంటల తరబడి ఫోన్లో మాటలాడుకుంటు ఉంటున్నారని తెల్పారు.గతంలో తమ సమితి తరుపున అనేక పోరాటాలు చేసినామని తెల్పారు.లక్షలలో జీతాలు తీసుకుంటు పిల్లలకు నాణ్యమైన భోధన చేయడంలేదని తెల్పారు.నిబంధనలు పాటించని ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో మండల ఎంపిపి భూక్య సుశీల రవింధర్ నాయక్,తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం

### - బట్టు రామచంద్రయ్య



భువనగిరి మేజర్‌న్యూస్ఃనూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం,ప్రభుత్వ విద్యా రవగాన్ని కాపాడుకుందాం అని అందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఐదు కోట్ల సంతకాల సేకరణ చేపడుతున్నట్టు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఏప్పల శాంతి కుమార్ అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే ,నూతన విద్యా విధానాన్నికి వ్యతిరేఖంగా విద్యార్దులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా మాటలాడుతు విద్యను బిజెపి ప్రభుత్వం కాషాయుకరణం,ప్రైవేటికరణ కోసం విద్యా విధానంలో నూతన జాతీయ విద్య విధానంను తీసుకు వస్తుందని తెల్పారు.దీనిని అన్ని వర్గాల ప్రజలు వ్యతీరేఖించాలని కోరారు.ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేదల, మద్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేయాలని చూస్తుందని తెల్పారు.దీని వలన 90శాతం విద్యార్దులు నాణ్యమైన విద్యను కోల్పోవడం జరుగుతుందని తెల్పారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులుగా హిందుత్వ రాజ్యాన్ని తీసుకురావాలని బిజెపి ప్రభుత్వ ప్రయత్నిస్తుందని ,దీనిని ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ,జిల్లా నాయకులు మారుపాక లోకేష్,రామ్ పాక చందు,విద్యార్దులు పల్లవి,స్వాతి,ఉమా,రవళి,సంధ్య పాల్గోన్నారు.

# వక్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన భువనగిరి ఓబీసీ సెల్ నాయకులు

భువనగిరి, మేజర్‌న్యూస్ : వక్ బోర్డ్ చైర్మన్ భాధ్యతలు సీకరిస్తున్న అజ్మతుల్లా హుస్సేన్‌ను భువనగిరి ఓబీసీ సెల్ నాయకులు హజ్ హౌస్‌లో కలసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా వారు మాటలాడుతు భువనగిరిలోని అనేక వక్ భోర్డు భూములు కబ్జాకు గురైనాయి అని వాటి పరిరక్షీంచాల్సిన అవసం ఎంతైన కలదని తెల్పారు.ఈ కార్యక్రమములో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కోఅర్డినేటర్ బెండ శ్రీకాంత్,మాజీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి ఫసియోద్దీన్,ఎండి సుల్తాన్,మచ రాజు పాల్గోన్నారు.



# తొగర్రాయి సమ్మక్క - సారక్క దేవాలయాన్ని దర్శించుకున్న భక్తులు



కోదాడ, మేజర్ న్యూస్ : మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు తొగర్రాయి గ్రామంలోని సమ్మక్క సారక్క దేవాలయాన్ని దర్శించుకున్నారు. వన దేవతలకు పూజలు చేసి, మొక్కులు సమర్పించుకున్నారు. మేడారంకు వెళ్లలేని భక్తులు తొగర్రాయి ఆలయాన్ని సందర్శించి మొక్కులు సమర్పించుకోవచ్చన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# విజయవంతమైన ప్రజా సంకల్ప యాత్ర



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర విజయవంతమైంది. ఈ యాత్రలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, ఈటెల రాజేందర్, బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం సాధ్యం కాదు, అములుకాని హామీలు ఇచ్చారు. అందేకే ప్రజలు బీజేపీకి ఓట్లు వేసి ప్రధానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

# బొబ్బిళ్ల మురళికి శుభాకాంక్షలు తెలిపిన చెవగొని వెంకటేష్‌గౌడ్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పట్టణ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన చైర్మన్‌గా ఎన్నుకోబడ్డ బొబ్బిళ్ల మురళి గురుస్వామికి చౌటుప్పల్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు చెవగోని వెంకటేష్‌గౌడ్ వారిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి స్వామి వారికి సైవచేసే భాగ్యం దక్కినందుకు అభినందనలు తెలుపుతూ ఇలాంటి పదవులు ముందు భవిష్యత్తులో మరిన్ని స్వీకరించి ఉన్నత స్థాయికి ఎదగాలని స్వామివారి దీవెనలు బొబ్బిళ్ల మురళీకి ఎప్పుడు ఉండాలని కోరారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి



ఎన్నికయ్యారు. దేవాలయ కమిటీ సభ్యులుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలత, తూర్పాటి నరసింహలు ఎన్నికైనారు. వీరికి నియామకపత్రాలను కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుల చేతుల మీదుగా బుధవారం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నూతన చైర్మన్ బొబ్బిళ్ల మురళీ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, కాంగ్రెస్‌పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వీ నరసింహగౌడ్, పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటేశ్వర్లు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, సైదులు గౌడ్, ఎర్రగోని లింగస్వామి, చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివమహాదేవ ఆలయ చైర్మన్‌గా బండమీది ఎల్లయ్య ఎన్నిక



చౌటుప్పల్ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని లింగోజిగూడెంకు గ్రామంలోని శ్రీ మహాదేవి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా బండమీది ఎల్లయ్య ఎన్నికయ్యారు. దేవాలయ కమిటీ సభ్యులుగా భాతరాజు యాదయ్య, మందోరి నరేష్, బోసి అన్నపూర్ణ, బాతరాజు స్వామి లను ఎన్నుకున్నారు. కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చెర్మన్ వెన్‌రెడ్డి రాజుల చేతుల మీదుగా బుధవారం వీరికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బండమీది ఎల్లయ్య మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, కాంగ్రెస్‌పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వీ నరసింహగౌడ్, పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటేశ్వర్లు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, సైదులు గౌడ్, ఎర్రగోని లింగస్వామి, చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

హాలియా, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే మార్చి 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. బుధవారం ఎం.ఎల్.సి. ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు ఎస్.పి నాగేశ్వరరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. అదేవిదంగా ఇప్పటివరకు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఇప్పటివరకు సూర్యాపేటలో 24039, కోదాడ 11167, హుజూర్ నగర్ 12085 మొత్తం 47291 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేటలో 31 కేంద్రాలు, కోదాడ 22, హుజూర్ నగర్ 18 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హట్స్ ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 24 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింప బడునని తెలిపారు.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



చౌటుప్పల్ మేజర్ న్యూస్ః మృతి చెందిన చిన్ననాటి స్నేహితుడికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. 1995-96లో 10వ తరగతిని చౌటుప్పల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన పూర్వవిద్యార్థి మహేశ్వరం నరేందర్ అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించి తలా కొంత ఆర్థిక సహాయాన్ని పోగుచేసి వారి కుటుంబానికి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాదరావు, కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, చేతుల మీదుగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు బింగు శ్రీనివాస్‌గౌడ్ శంకర్, సొప్పరి శంకర్, నలపరాజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల కీలకపాత్ర తప్పనిసరి



చివ్వెంల మేజర్ న్యూస్ఃలోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల కీలకపాత్ర తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధన ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుక 18 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఎంసిసి నోడల్ అధికారిగా సతీష్ కుమార్, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జడ్పి సీఈఓ అప్పారావు. ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అఫీసర్‌గా జి. శ్రీధర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఫర్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ జిల్లా రవాణా అధికారి సురేష్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఫర్ స్వీప్ జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్‌లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ న్యూ మోడల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు విప్పర్ల రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చివ్వెంల మేజర్ న్యూస్ః మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో రాత్రి సుమారు 1 గంట సమయంలో చోరికి పాల్పడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కళ్లు రాములమ్మ భర్త వెంకట్‌రెడ్డి (లేట్) వయస్సు 85 సం.లు తన యొక్క ఇంటి ముందు ఉన్న రేకుల వరండాలో పడుకొని ఉండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమె నోరు మూసి ఆమె మెడలో ఉన్న 4 తులాల బంగారపు పుస్తెల తాడు దొంగిలించుకొని మోటార్ సైకిల్‌పై పారిపోయాడు. ఆమె అరుపులు విని ప్రక్క ఇంట్లో పడుకున్న కొడుకు మల్లారెడ్డి మరియు కోడలు లేచి రాగా నేరస్థుడు అప్పటికే పారిపోయినాడు. బాధితురాలి కొడుకు మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించనైనది. మండల ప్రజలు తెలియజేయునది ఏమనగా గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానితులు గ్రామాలలో సంచరించినట్లు అయితే వారిని పట్టుకొని పోలీస్ వారికి తెలియజేయగ లరు. కొంతమంది వ్యక్తులు మోటార్ సైకిళ్లపై తిరుగుతూ దొంగతనాలు చేస్తున్నారు అని సమాచారం కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ వారి సూచన.

# కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఎక్సైజ్ సిఐ నాగతకు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్స్ సైజ్ సిఐ బానోజీ నాయక్ కు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు రగీరు కృష్ణయ్య మాట్లాడుతూ,కల్లుగీత కార్మిక సమస్యలను పరిష్కరించాలని, ప్రతి గ్రామంలో ఈత చెట్లను పెంచాలని, కల్లుగీత కార్మికులు నూతన సభ్యత్వాలను ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేసియాలను వెంటనే ఇవ్వాలని, నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలను విడదీస్తూ నూతన లైసెన్సులు ఇప్పించాలని, రగిరు కృష్ణయ్య అన్నగారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, జిల్లా నాయకులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, కునూరు మల్లేశం, మండల కార్యదర్శి పులిబిక్షం, మారగొని అశోక్ గౌడ్, మాల్లేగోని లక్ష్మయ్య, పల్సం అంజయ్య గౌడ్, మారగోని పెద్దులు గౌడ్, పల్లె సత్యం పాల్గొన్నారు.

# రామన్నపేట నూతన ఎస్ఐ పి.మల్లయ్య బాధ్యతల స్వీకరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట నూతన ఎస్ఐగా పి.మల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే చట్టాన్ని ఉల్లంఘించి. మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే వారు ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎస్ఐ పి మల్లయ్య అన్నారు.

## జిల్లాలో పిఆర్‌టియు తెలంగాణ ప్రధాన కార్యదర్శి

# సుంకరి బిక్షంగౌడ్‌కు అనూహ్య ఆదరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర సంఘం క్యాలెండర్ డైరీల ఆవిష్కరణలో భాగంగా పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ బుధవారంరామన్నపేట, వలిగొండ, చౌటుప్పల్ మండలాలలోని పాఠశాలలో జరిపిన సుడిగాలి పర్యటనకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల నుండి ఊహతీత ఆదరణ లభించింది. ఈ సందర్బంగా సుంకరిబిక్షంగౌడ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పాటుపడే సంఘం పిఆర్‌టియు తెలంగాణ సంఘమని, ఇందుకోసం సంఘానికి తగినంత మద్దతు అందజేయవలసిందిగా ఉపాధ్యాయులను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్,రాష్ట్ర నాయకురాలు దుర్గాబాయి, ఉపేందర్ జీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జనగాం వెంకన్న గౌడ్, రెబల్లి శరత్, పంతంగి కరుణాకర్ గోపి పాల్గొన్నారు.

# షిర్డి సాయి బాబా దేవాలయ 22వ వార్షికోత్సవం



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని బ్దసోమరం గ్రామములో వెలసిన షర్డీ సాయి బాబా దేవాలయ 22వ వార్షికోత్సవంను అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం 6గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ, 7గంటలకు గణపతి హోమం, 8గంటలకు ధుని పూజా, 8.30నిమిషాలకు బాబాకి ప్రత్యేక అభిషేకాలు, మధ్యాహ్నం 12గంటలకు హరతీ,12.30నిమిషాలకు సాయి తీర్ధప్రసాద వితరణ, మహ అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు.అనంతరం వారు మాటలాడుతు బాబా ఆలయ అవరణలో 2లక్షల50వేలతో షేడ్ నిర్మాణం చేసిన దాత రావి సుమతి నర్సింహరెడ్డిని ఘనంగా సన్మానించుకున్నారు.అదేవిదంగా ఆలయంలో నవగ్రహల చూట్టూ ఫెన్సింగ్,ఆలయంలో ప్రత్యేక మరమత్తులు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమములో రావి సుమతి నర్సింహరెడ్డి,రావి వెంకట్‌రెడ్డి సుమలత,దేవాలయ అధ్యక్షులు రావి శ్రీహిత రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కాటిక అనుజరాని జంగయ్య,సబితా సత్యనారాయణ రెడ్డి,జూబితా శ్రీనివాస్‌రెడ్డి, సబిత సత్యనారాయణరెడ్డి,పెద్దలు,భక్తులు,సాయి భక్తులు పాల్గోన్నారు.

# విరాళం అందించిన తీన్మార్ మల్లన్న



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్‌కళాశాలలోని తాను చదువుకున్న కళాశాలలోని లైబ్రరీ గది నిర్మాణం కోసం తన వంతుగా 2లక్షల రూపాయల విరాళంను బుదవారం అందించారు.

# తాటి కార్పోరేషన్ నుండి ఆర్ధిక సహాయం అందజేత

చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని జేరిపోతులగూడెం గ్రామానికి చెందిన భయ్యా రాములు అనే కల్లుగీత కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడి మృతి చెందటం జరిగింది. దినకర్మల ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్ధిక సహాయంగా 25000 రూపాయలు చెక్కు వారి భార్య బయ్యా రమణకు తాటి కార్పోరేషన్ నుండి మంజూరు కాగా బుధవారం నాడు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బెల్లకొండ వెంకటేశ్వర్లు(పెద్ద), బేతవోలు మాజీ సర్పంచి చంద్రకల, వట్టికూటి నాగయ్య, బెల్లకొండ రామస్వామి, ఆ సొసైటి అధ్యక్షులు పారెపల్లి నాగేశ్వర్‌రావు, భయ్యా హుస్సేన్, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు



చిలుకూరు మేజర్ న్యూస్ః మండలంలోని నారయణపురం గ్రామానికి చెందిన మానస భర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో విషయం తెలుసుకున్న మిత్రులు పిల్లల పేరున రూ. 1,16,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్స్ పిల్లలకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మెట్స్ జ్యోతి, అనూష, కృష్ణవేణి, సింధు, సుజాత, బేబి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ముగిసిన పదవ తరగతి ఇంటర్నల్స్ మార్క్స్ పరిశీలన

చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గురుకుల, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ పరిశీలన ఈ నెల 19,20,21 తేదీలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. పదవ తరగతిలో ప్రతి సబ్జెక్టుకు 100 మార్కులు ఉండగా వార్షిక పరీక్ష 80 మార్కులు కాగా ఫార్మేటివ్ అసెస్మెంట్ సగటు 20 మార్కులు కేటాయించారు. వీటిని విద్యార్థుల యొక్క ప్రతిస్పందనలు, ప్రాజెక్ పని, రాత పనులు మరియు స్లిప్‌టెస్ట్‌లలో వచ్చిన మార్కుల ఆధారంగా కేటాయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృంద సభ్యులు ఆదినారాయణ, ఉపేందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు వికాస సమితి అడవిదేవులపల్లి మండల సెక్రటరీగా గోవర్ధన్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః సమాచార హక్కు వికాస సమితి అడవిదేవులపల్లి మండల సెక్రటరీగా అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కోట్రా గోవర్ధన్‌ను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణరెడ్డి మంగళవారం నియమించారు. అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే మండల సెక్రటరీగా నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణరెడ్డి కృతజ్ఞతలు తెలపారు.

# తేజ కాలేజ్ ఫార్మసీలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : తేజ కాలేజ్ ఫార్మసీలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల సీఈఓ ఎస్ ఎస్ రావు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరికి మాతృభాష కీలకం అన్నారు. పలు అంశాలపై తెలుగులో మాట్లాడిన విద్యార్థులు మౌనిక, శాలిని, మనీషా, మమత, దీపక్‌లను అభినందించారు.



సూర్య



# కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుంది

**- పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి దే విజయం**

**- మాజీ మంత్రి ఈటల రాజేందర్**






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : విజయసంకల్ప యాత్రలో భాగంగా యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచ గుర్తింపు పొందిన గొప్ప నాయకుడు ప్రధాని ఎట్ ద రేట్ ఆఫ్ నరేంద్రమోదీ అధ్వర్వంలో భారతదేశం గొప్ప పేరు తెచ్చుకుంది. దేశవ్యాప్తంగా ఆయన నాయకత్వంలో పురోగమిస్తోంది. ప్రాంతాలతో తేడాలు లేకుండా, దక్షిణ, ఉత్తర భారత దేశప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు. మళ్లీ ఆయనే ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. తెలంగాణలో కూడా రాష్ట్ర బీజేపీ 17 పార్లమెంటు నియోజక వర్గాలను 5 క్లస్టర్లుగా విభజించుకున్నాము. ఇక్కడ భాగ్యలక్ష్మి అమ్మవారి పేరుమీద ఈ క్లస్టర్‌కి రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాసం వెంకటేశ్వర రావు అధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర కొనసాగుతోంది. మోదీ నీతి అయోగ్ ద్వారా రాష్ట్రాల పురోభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని భావించారు. రాష్ట్రాలకు స్వతంత్ర్యంగా ప్రణాళికలు రూపొందించుకునే స్వేచ్ఛనిచ్చారు. గత తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రప్రభుత్వ పథకాలను తన సొంతడబ్బులతో ఇస్తున్నట్లు ప్రగల్భాలు పలికేవారు. ప్రతిపక్షాలకు కూడా పాలనలో భాగస్వామ్యం ఇవ్వాలని మోదీ ప్రకటించారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా నియోజకవర్గ పనులు చేయిస్తున్నామని చెప్పుకుంటున్నారు. దీనితో ప్రజలు ఈ పార్టీలతో విసిగిపోయారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై కూడా ప్రజలకు నమ్మకం పోతోంది. దీనితో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మాత్రం బీజేపీనే గెలిపించుకుంటామని ప్రజలు చెప్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కనీసం వాళ్లు అయినా చదివారా ? అనే అనుమానం వస్తోంది. మహిళా, విద్యార్థి, రైతు పాలసీలతో ప్రజలను మభ్యపెట్టే పనులు చేస్తున్నారు. ఇప్పుడు రైతు రుణమాఫీని అమలు చేసే పరిస్థితి లేదు. వేలకోట్ల అప్పులు తెలంగాణలో పేరుకొనిపోయాయి. తెలంగాణ ప్రజలకు ఇదే చెప్తున్నాను. ప్రధానమైన వారి 64 హామీలను ఒక్కసారి చదివి అర్థం చేసుకోమని కోరుతున్నాను. ప్రధాని మోదీ ఎన్నడూ అబద్ధపు హామీలు గుప్పించలేదు. ఎలాంటి హామీలు ఇవ్వకుండానే రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో నాణ్యమైన పసుపునందించే నిజామాబాద్ రైతులకు ఎన్నాళ్లుగానో కలగా ఉన్న పసుపు బోర్డును ప్రారంభించారు. ఖాజీపేటలో వ్యాగన్ ఫాక్టరీ కూడా ఆమోదించారు. కాచిగూడా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లను విమానాశ్రయాలు ఉన్నంత అందంగా వందలకోట్లతో తీర్చిదిద్దుతున్నారు. అందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే ఏమవుతుందో ప్రజలకు అనుభవమే. గతంలో కాంగ్రెస్ పాలనలో అతుకులబొంతలా ఉన్న ఇండియా కూటమి పార్టీలతో కూడిన కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఎన్నిసార్లు ప్రధానులు మారారో మీకు తెలుసు. భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా వారికి అండగా నిలబడుతూ ప్రజలకు భరోసా ఇచ్చారు ప్రధాని మోదీ. నేడు దేశంలో ఉగ్రవాదుల భయం లేదు. కాంగ్రెస్ పాలనలో ఉన్నట్లు ఇతర దేశాలకు భయపడేది లేదు. సగర్వంగా భారతదేశం ప్రపంచంలో చక్కటి గుర్తింపు తెచ్చుకుంది. ప్రజలు ఎవ్వరి మాటలూ వినకుండా, తాత్కాలిక ప్రలోభాలకు గురి కాకుండా దేశాభివృద్ధి కోసం ప్రధాని మోదీని, భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరుతున్నాను. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ బీజేపీ ఏపార్టీతోనూ పొత్తు లేకుండా స్వతంత్ర్యంగా పోటీ చేస్తుందని ప్రకటిస్తున్నాను. అధిష్టానం పోటీ చేయమంటే మల్కాజ్ గిరి నుండి పోటీ చేస్తాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ స్టేట్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ప్రోగ్రాం ఇన్చార్జి లింగస్వామి, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, సమావేశ అధ్యక్షుడు జవహర్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, కౌన్సిల్ రచ్చ శ్రీనివాస్ నరేందర్ సత్యం సంతోష్ అశోక్ గౌడ్ కృష్ణ ప్రవీణ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌ను సన్మానించిన బోగారం అంబేద్కర్ యువజన సంఘం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నుఆయన స్వగృహంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ దాత, కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ సహకారంతో గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశమును సహకారం కోరగా అందుకు ఆయన సాను కూలంగా స్పందించి అంబేద్కర్ యువజన సంఘానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేడి కృష్ణ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య, కోశాధికారి మేడి నరసింహ, చింతల మల్లేష్, మేడి ఆంజనేయులు, మేడి సాయిబాబా, మల్లేష్, మేడి నరసింహ, ముఖేష్ పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన తొనుకునూరి సైదులు గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా నూతన డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.రవి కుమార్‌ను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్ బుధవారం సూర్యాపేటలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీపీఐ(యు)-ఆర్ఎంపిఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీ భారీ ర్యాలీ

**- వస్కుల మట్టయ్య ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు**






మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః బుధవారం నాడు ఎంసీపీఐ(యు)- ఆర్ ఎంపిఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీ మేరకు ఎంసీపీఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రౌండు నుండి హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య కేంద్ర కమిటి సభ్యులు మాట్లాడుతూ మన దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మత సామరస్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. దేశంలో రోజురోజుకు పోతుందని అన్నారు. తమ తప్పుడు ఆలోచనలతో లౌకిక రాజ్యాన్ని మతరాజ్యంగా తయారు చేయాలని పూనుకుంటున్నారు. ఆనాడు దేశ స్వతంత్ర్యం కోసం పరాయి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన భారత జాతి ఈ రోజు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారతజాతి ప్రమాదంలో పడకుండా వామపక్ష శక్తులు లౌకిక శక్తులు పోరాడే పరిస్థతి వచ్చిందన్నారు. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనలను ప్రజలపై రుద్ది ప్రజలలో ఐకమత్యం లేకుండా చేస్తుందన్నారు. కార్పోరేట్ల ప్రయోజనం కోసం ప్రజల ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మత సామరస్యానికి ప్రమాదాని తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. రైతులకు పండించిన పంటకు చట్టం చేయకుండా కార్మికులు ఎన్నో సంవత్సరాలు 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని దినాన్ని తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, నాయకులు మోహన్ నాయక్, కిరణ్, భరత్, ఆశీర్వాదం, వీరన్న, జ్యోతి, లింగమ్మ, శ్రీను, పవన్, సతీష్, మహేందర్, కిరణ్, శంకర్, సుజేందర్, పాల్గొన్నారు.

## వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందుకున్న ఉప్పల రమేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః కాచారం గ్రామములోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి చేతుల మీదగా రాజపేట మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ అందుకున్నారు. ఈ సందర్బంగా వంగపల్లి అంజయ్య స్వామి మాటలాడుతు ఈనెల 25న రేణుక దేవాలయం వార్షికోత్సవం వేడుకల సందర్బంగా ఈ ఆహ్వాన పత్రికను ఉప్పల రమేష్‌కు అందించడం జరిగినదని తెల్పారు. అనంతరం రాజపేట మండల ఆర్యవైశ్య నాయకులకు కూడ అందించడం జరుగుతుందని తెల్పారు.